



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

పేజీలు : 4 వెల రూ.4/-

సంపుటి : 7 సంచిక : 247

**Circulated by :** Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 9 ఫిబ్రవరి 2024


## సి ఎం ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన రాజ్యసభ అభ్యర్థులు



**తాడేపల్లి,కలంకౌంటర్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్ధులుగా గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలను ఎంపిక చేసిన వైయస్సార్సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైయస్.జగన్. అసెంబ్లీలో ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలు. ఈ సందర్భంగా ముగ్గురు రాజ్యసభ అభ్యర్ధులను అభినందించిన ముఖ్యమంత్రి వైయస్.జగన్.

## వైసీపీ లో చేరిన పెంచలయ్య

**తాడేపల్లి,కలంకౌంటర్ :** శాసనసభలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కందుకూరుకి చెందిన డాక్టర్ వి.పెంచలయ్య. డాక్టర్ వి.పెంచలయ్యతో పాటు ముఖ్యమంత్రిని కలిసిన ఆయన ఇద్దరు కుమార్తెలు వి.అరవింద, డాక్టర్ వి.ఐశ్వర్యలు. కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి.



## టీడీపీకి 17 లోక్‌సభ సీట్లు : ఇండియా టుడే సర్వే

**అమరావతి,కలంకౌంటర్ :** ఏపీలో తెలుగుదేశం పార్టీ సత్తా చాటబోతోంది. 17 లోక్‌సభ స్థానాల్లో విజయ దుందుభి మోగించబోతోందని 'ఇండియా టుడే' అంచనా వేసింది. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి గట్టి షాక్ తగలబోతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని 25 లోక్‌సభ స్థానాల్లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే తెలుగుదేశం పార్టీ 17 లోక్‌సభ స్థానాలు గెలుచుకోబోతోంది. వైసీపీ 8 స్థానాలకు పరిమితం కానుంది. 'మూడ్ ఆఫ్ ది నేషన్' పేరిట ఇండియాటుడే సంస్థ నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన సర్వే ఫలితాలను గురువారం వెల్లడించింది. 2023 డిసెంబర్ 15 నుంచి జనవరి 28 వరకు సర్వే నిర్వహించినట్లు తెలిపింది. 2019 ఎన్నికల్లో 151 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించిన వైసీపీ 22 లోక్‌సభ స్థానాలనూ గెలుచుకుంది. టీడీపీ 3 స్థానాలకే పరిమితమైంది. ఈసారి ఎన్నికల్లో ఫలితాలు తారుమారు కానున్నాయని ఇండియా టుడే సర్వే అంచనా వేసింది. 45 శాతం ఓటింగ్‌తో తెలుగుదేశం పార్టీ 17 లోక్‌సభ స్థానాలను గెలుచుకోబోతోందని పేర్కొంది. వైసీపీ 41 శాతం ఓటింగ్‌తో 8 స్థానాలకు పరిమితం కానుందని తెలిపింది. ఇక తెలంగాణలో అధికార కాంగ్రెస్ ఈసారి 10 స్థానాలు గెలుచుకునే అవకాశం ఉందని ఇండియా టుడే సర్వే పేర్కొంది. 17 లోక్‌సభ స్థానాలకు గానూ బీజేపీకి 3, భారాసకు 3, మజ్లిస్ 1 సీటు గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. గత ఎన్నికల్లో భారాసకు 9, బీజేపీకి 4, కాంగ్రెస్‌కు 3, మజ్లిస్ ఒక సీటు వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ లోక్ సభలోనూ అదే ఒరవడిని కొనసాగిస్తూ ఏడు స్థానాలు పెంచుకోనుందని సర్వే అంచనా వేసింది. భారాసకు భారీగా సీట్లు తగ్గనున్నట్లు తెలిపింది. బీజేపీ ఒక ఎంపీ సీటు కోల్పోనుందని తెలిపింది.

## రూ.1600 కోట్లతో ఆలయాల అభివృద్ధి

**● విప్లవాత్మక సంస్కరణలతో దేవదాయ శాఖలో సువర్ణాధ్యాయం ● గత ప్రభుత్వంలో దేవాలయాలు కూల్చేశారు ● దేవాలయాల ఉద్యోగులకు పదోన్నతులు ● ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ**



**గుంటూరు,కలంకౌంటర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ళ పాలనలో దేవదాయ, ధర్మాదాయ శాఖలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన సంస్కరణలు దేవదాయ శాఖలో ఒక సువర్ణాధ్యాయం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలో మంత్రి ఛాంబరులో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గడచిన ఐదేళ్ళ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సమర్ధవంతంగా జరిగిందని, అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరిందని అన్నారు. ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శించడం బాధాకరమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అనేక దేవాలయాలను కూల్చేయగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వాటిన్నంటిని పునరుద్ధరించడమే కాకుండా 4500 కొత్త ఆలయాలను నిర్మించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1600 కోట్ల వ్యయంతో ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. శ్రీశైలం దేవాలయంలో భక్తులకు సౌకర్యం కల్పించే దిశగా సాలమండపాలు నిర్మాణాలను త్వరలో ప్రారంభించనున్నామని తెలిపారు. విజయవాడలో ఇటీవల జరిగిన మహాలక్ష్మి యజ్ఞం ఫలితంగా కేంద్రం నుంచి నిధులు వరదల్లా పారాయన్నారు. 2018 వరకు 1621 దేవాలయాలకు మాత్రమే ధూపదీప నైవేధ్యాల సౌకర్యం ఉండేదని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10వేల దేవాలయాల వరకు ధూపదీప నైవేధ్యాలు జరిగేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని తెలియజేసే విధంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా వార, మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. అర్చక వెల్ఫేర్ బోర్డు, ఆగమ సలహామండలి, అర్చక ట్రైనింగ్ అకాడమీని ఏర్పాటు చేశామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సౌకర్యం కల్పించే విధంగా సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ఆన్‌లైన్ బుకింగ్ కోసం యాప్‌ను కూడా రూపొందించామన్నారు. దేవాలయాల భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకునేందుకు కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఎండోమెంట్ ఆస్తుల లీజు గడువు ముగిశాక ఖాళీ చేసే విధంగా ఒక చట్టాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. ఆ చట్టం ప్రకారం వారిని ఖాళీ చేసేలా చర్య లు తీసుకుంటుందన్నారు. అర్చకులు పనిచేసే దేవాలయాల పరిధిలో వారికి ఇళ్ళ స్థలాలు కేటాయించామన్నారు. అందులో భాగంగా ఇళ్ళు లేని పేద అర్చకులకు ఇళ్ళు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామని చెప్పారు. చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పదోన్నతులు కల్పించడమే కాకుండా ఆలయాల నిర్మాణాలలో క్వాలిటీని పెంచేందుకు ఇంజనీర్లను నియమిస్తున్నామన్నారు. ప్రీ ఆడిట్ సిస్టంను అమల్లోకి తెచ్చింది వైసీపీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపు, పదోన్నతులు కల్పించిన సందర్భాన్ని పురస్కరించుకుని పలు దేవాయాలకు చెందిన ఉద్యోగులు మంత్రి కొట్టు సత్యనారాయణకు అభినందనలు తెలిపి గజమాలతో సత్కరించారు.

## జగన్ ప్రభుత్వం అరాచకంపై లోకేష్ "శంఖారావం"

**● 11నుంచి ఉత్తరాంధ్రలో యువనేత పర్యటన ● రోజుకు 3నియోజకవర్గాల్లో కేడర్ తో సమావేశాలు**




**అమరావతి,కలంకౌంటర్ :** జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనపై ప్రజా చైతన్యమే లక్ష్యంగా సాగిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర స్ఫూర్తితో యువనేత లోకేష్ ఈనెల 11వతేదీనుంచి "శంఖారావం" పేరుతో మరో యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్ ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో ఈసారి యువనేత పర్యటన సాగనుంది. శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నుంచి ప్రారంభం కానున్న శంఖారావం యాత్ర ప్రతిరోజూ 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగనుంది. 11రోజులపాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ఈ యాత్ర సాగనుంది. వార్డు స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగట్టడం, అదే సమయంలో వివిధవర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేయడం, రానున్న ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశాలపై లోకేష్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారు. నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం యువనేత లోకేష్ ఆయా నియోజకవర్గ కేంద్రాలకు వెళ్లి కేడర్ తో సమావేశమవుతారు. 58నెలలుగా ఉత్తరాంధ్రలో జగన్ అండ్ కో చేసిన విధ్వంసం, ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి అధికారంలోకి వచ్చాక చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చిస్తారు. శంఖారావం యాత్ర సందర్భంగా వైసిపి పాలనలో తప్పుడు కేసులు, వేధింపులకు గురైన కార్యకర్తలు, వివిధవర్గాల ప్రజలకు యువనేత లోకేష్ భరోసా కల్పిస్తారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు, మహిళలపై మారణహోమం సృష్టించారు. వైసిపి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా 80మంది టిడిపి కార్యకర్తలకు హత్యలకు గురయ్యారు. వీరితోపాటు 188మంది దళితులు, 63మంది ఎస్టీలు, 40మంది బిసిలు, 23మంది మైనారిటీలను జగన్ ప్రభుత్వం పొట్టనబెట్టుకుంది. తెలుగుదేశం పార్టీ కేడర్ పై 2లక్షలు, బిసిలపై 26వేలు, ఎస్సీలపై 11వేల భౌతిక దాడులు జరిగాయి. జగన్ అరాచకపాలనలో రాష్ట్రంలో మహిళలపై 52,587 నేరాలు జరిగాయి. అంటే రోజుకు సగటున 50, గంటకు రెండు నేరాలు నమోదైనట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బి) గణాంకాలు చెబుతున్నాయి. మహిళ ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో దేశంలోనే ఏపీ నెంబర్ 1 గా నిలిచింది. ఇక జగన్ అసమర్థ పాలన కారణంగా 4వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కరోనా సమయంలో వైద్యసదుపాయాలు అందుబాటులో లేనికారణంగా 50వేలమంది అమాయకుల ప్రాణాలు గాల్లో కలిశాయి. ధనదాహంతో జగన్ ప్రవేశపెట్టిన జె-బ్రాండ్ల మద్యం తాగి 30వేలమంది మృత్యువాతపడ్డారు. ఇవన్నీ జగన్మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వ హత్యలే. గత ఏడాది జనవరి 27వతేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాలచెంత యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రవ్యాప్తంగా పల్లెలు, పట్టణాలను ఏకం చేస్తూ ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చింది. అధికారపార్టీ పెద్దల అవినీతి, దౌర్జనాలను ఎండగడుతూ 226 రోజులపాటు 3132 కి.మీ.లు కొనసాగిన యువగళం అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. జగన్ పాలనలో బాధితులు మారిన అన్నివర్గాల ప్రజలకు నేనున్నాని భరోసా ఇస్తూ రాయలసీమ, కోస్తాంధ్రలో 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2197 గ్రామాల మీదుగా యువగళం పాదయాత్ర జైత్రయాత్రలా సాగింది. ఈ యాత్ర ద్వారా సుమారు కోటిమంది ప్రజలను యువనేత లోకేష్ నేరుగా కలుసుకొని వారి కష్టాలు తెలుసుకున్నారు. ఉత్తరాంధ్రలో కూడా యువగళం పాదయాత్ర కొనసాగాల్సి ఉన్నప్పటికీ అధికారపార్టీ కుట్రలు, కుతంత్రాలతో చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో 79రోజులపాటు యాత్రకు విరామం ప్రకటించాల్సి వచ్చింది. ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో విశాఖపట్నం పరిధిలోని అగనంపూడి వద్ద డిసెంబర్ 18వతేదీన యువనేత లోకేష్ యువగళం పాదయాత్రను అనివార్యంగా ముగించారు. యువగళం ముగింపు సందర్భంగా విజయనగరం జిల్లా పోలిపల్లి వద్ద నవశకం పేరుతో నిర్వహించిన బహిరంగసభ ఈ దశాబ్దంలో అతిపెద్ద సభగా చరిత్ర సృష్టించింది. తొలుత నిర్ణయించిన ప్రకారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో యువగళం పాదయాత్ర కొనసాగక పోవడంతో ఆ ప్రాంతప్రజలు, కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు శంఖారావం పేరుతో నియోజకవర్గాల వారీగా పర్యటనలు చేపడుతున్నారు.

**శంఖారావం మొదటి మూడు రోజుల షెడ్యూల్..** 11-2-24 న ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి 12-2-24 న నరసన్నపేట, శ్రీకాకుళం, ఆముదాల వలస,13-2-24 న పాతపట్నం, పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరగనుంది.

## కర్లపాలెం నిర్వాసితులకు అండగా ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు, కలంకౌంటర్, అసెంబ్లీ సమావేశాలు ముగిసాక వెంటనే శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి నేరుగా రామాయ పట్నం పోర్టు దగ్గర ఆందోళన చేస్తున్న కర్లపాలెం గ్రామస్తులు దగ్గరకు చేరుకొని, వారికి సంఘీభావం ప్రకటించారు. పోర్టు ఆఫీస్ ను మూసి వేయించారు. రేపటి నుండి మీకు అండగా టెంటు లో ఉంటానని వారికి బరోసా కల్పించారు. అధికారుల తీరుపై మండి పడ్డారు.ఎం డి ప్రతాప్ కుమార్ రెడ్డి తో ఫోన్ మాట్లాడి పరిష్కారం చేయాలని కోరారు. సెల్యూషన్ ఒక లక్ష రూపాయలు ఇస్తామన్నారు. ప్రజలు ఇ ది మాకు అవసరం లేదు. ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, చాపల రమణయ్య బాలాజీ వెంకట్, మేరయ్య శ్రీను, సుజాత నెల్లూరు దుర్గ నాయుడు నిర్మల చాపల వెంకటేశ్వర మ్మ పాల్గొన్నారు.



# మాధవి రెడ్డికి సన్మానం



**కడప,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గం అభ్యర్థి మాదవి రెడ్డి పర్యటన లో స్వాగతం పలికి సన్మానించిన ప్రముఖుడు పడుచూరి వెంకటేశ్వర్లు.

# మరణించిన కుటుంబానికి అండగా నిలిచిన మాదివాడ వెంకటకృష్ణ..



**మోపిదేవి,కలంకౌంటర్ :** చెరువులో పడి మరణించిన కుటుంబానికి జనసేన పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ నాయకులు, అక్షయ డెవలపర్స్ అధినేత మాది వాడ వెంకటకృష్ణ ( క్రిస్టియన్ ) అండగా నిలిచారు. మోపిదేవి మండలంలోని పెదప్రోలు పంచాయతీలో మూడవ వార్డుకు చెందిన బొర్రా నాగరాజు ( 40 ) ఇటీవల చెరువులో పడి మృతి చెందారు. మృతునికి భార్య నాగలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న నాగరాజు ఆకస్మికంగా మృతి చెందగా, ఇరువురు కుమారులు వికలాంగులు కావడంతో ఆ కుటుం బం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. పెదప్రోలు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు బాచు శ్రీనివాసరావు ద్వారా విషయం తెలుసుకున్న వెంకటకృష్ణ బుధవారం సాయంత్రం రూ. పదివేల నగదును నాగరాజు తండ్రి వెంకటేశ్వర్లుకు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, బాదర్ల లోలాక్షుడు నాయుడు, కలపాల ప్రసాద్, మెరకనపల్లి నరేష్, మత్తి వంశీకృష్ణ, దోవారి మాధవ, కూరేటి రాఘవ, యడ్ల శంకరయ్య, యాన్నం వేణు, యన్నం రత్నారావు, బాచు రాము, లోయ కనక నరేష్, యార్లగడ్డ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# యాత్ర -2 సినిమా వీక్షించిన లీడర్స్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక సిరి వెంకట్ థియేటర్ లో యాత్ర 2 సినిమా ని తిలకించిన నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ.,మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ ,డిప్యూటీ మేయర్ శీలం భారతి ,పట్టణ అధ్యక్షులు షైక్ సిలర్ దాదా ,వివిధ డివిజన్ల మహిళ కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు డివిజన్ల ఇంచార్జ్ లు పాల్గొన్నారు

# సినీ నటి స్వప్న చౌదరి కి అవార్డు పురస్కారం



**హైదరాబాద్,కలంకౌంటర్ :** ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సినీ నటి, యాంకర్ స్వప్న చౌదరి కి అవార్డ్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా స్వప్న చౌదరి మాట్లాడుతూ ప్రముఖ నటుడు బాబు మోహన్, ప్రముఖ వ్యాపారవేత్త , యువ రాజకీయ నాయకులు చీకోటి ప్రవీణ్, పలువురు అతిథుల సమక్షంలో నాకు ఈ అవార్డ్ తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.

# జయహో బీసీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు : కుర్రా మాల్యాద్రి, బీసీ సెల్ అధ్యక్షులు



**పొన్నలూరు, కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జయహో బీసీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల బీసీ సెల్ అధ్యక్షులు కుర్రా మాల్యాద్రి గురువారం ఒక ప్రకటనలో కోరారు. జయహో బీసీ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి మరియు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, ఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య, నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు హాజరవుతున్నారని తెలిపారు. కావున నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన బీసీ నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

# ఎన్టీఆర్ జిల్లాలో మార్చి నెలాఖరు నాటికి 900 పంట కుంటల నిర్మాణాలు పూర్తి

- నున్నలోని మామిడి తోటలో పంట కుంటల తవ్వకాన్ని పరశీలించిన డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత
- సాగునీటి కొరతను అధిగమించేందుకు ఈ పంట కుంటలు దోహదపడతాయన్న సునీత



**విజయవాడ రూరల్,కలంకౌంటర్ :** ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి 900 పంట కుంటల నిర్మాణాలను పూర్తి చేస్తామని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) కార్యకలాపాలను పరిశీలిస్తున్న ఎన్టీఆర్ జిల్లా నీరు, నిర్వహణ సంస్థ (డ్వామా) ప్రాజెక్ట్ డైరెక్టర్ జుజ్జవరపు సునీత చెప్పారు. ఈ పంట కుంటలు భూగర్భ జలాలను పెంచేందుకు దోహదపడతాయని ఆమె తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్న మామిడి తోటలో జరుగుతున్న పంట కుంటల తవ్వకాలను డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత గురువారం పరిశీలించారు. ఉపాధి కార్మికులు ఈ కుంటలను తవ్వే పనిలో చురుకుగా పాల్గొంటున్నారు. ఆమె ఉపాధి కూలీలతో సంభాషించి వారి వారపు చెల్లింపుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 900 ఫారం పాండ్‌లను మంజూరు చేసిందన్నారు. వాటిలో ఇప్పటి వరకు 300 ఫారం పాండ్‌లు పూర్తయ్యాయని, మిగిలినవి పురోగతిలో ఉన్నాయని ఆమె తెలిపారు. సాగునీటి కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం మామిడి, సపోట, వేప, ఇతర ఉద్యానవనాల వద్ద ఈ పంట కుంటలను నిర్మిస్తోందని ఆమె తెలిపారు. అలాగే, రైతులు ఆసక్తి కలిగి ఉంటే వ్యవసాయ పొలాల్లో కూడా తవ్వేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. ఈ కుంటలలో సుమారు 36,000 లీటర్ల నుంచి 2 లక్షల లీటర్ల వరకు వర్షపు నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఫారం పాండ్స్‌లో నిల్వ ఉన్న నీరు మామిడి, ఇతర ఉద్యాన పంటలతో పాటు అంతర్గత పంటలను పండించడానికి దోహదపడుతుందని ఆమె వివరించారు. విజయవాడ రూరల్, విస్సన్నపేట, రెడ్డిగూడెం, ఎ కొండూరు, జి కొండూరు, ఇబ్రహీంపట్నం తదితర మండలాల్లో వేలాది మంది ఉపాధి కూలీలు ఫారం పాండ్‌ల తవ్వకంలో పాల్గొంటున్నారన్నారు. అంతే కాకుండా నీటి సంరక్షణ కోసం ఫీడర్ ఛానళ్ల నిర్మాణాన్ని చేపట్టామనిన తెలిపారు. వేసవి కాలానికి ముందే మొత్తం 900 కుంటల తవ్వకం పూర్తవుతుందన్నారు. ప్రస్తుతం ఉపాధి కూలీలు తమ పని ఆధారంగా నెలకు రూ. 1,500 డ్రా చేసుకుంటున్నారని సునీత తెలిపారు. ఇంకా, ప్రస్తుతం నున్నలో 20 మంది రైతులు తమ మామిడి తోటల వద్ద ఫారం పాండ్‌లను తవ్వుకోవడానికి ముందుకు వచ్చారని ఆమె చెప్పారు. అయితే ఉపాధి కూలీల సహకారంతో అనేక ఫారం పాండ్‌లను తవ్వేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. అనంతరం విజయవాడ రూరల్ మండలం నున్నలో ఫారం పాండ్స్ తవ్వకాన్ని విజయవంతం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ సువర్ణ రేఖను డ్వామా పీడీ సునీత సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి పథకం ఇంజినీరింగ్ కన్సల్టెంట్ కె.శ్రీనివాసరావు, టెక్నికల్ అసిస్టెంట్ పిఎ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ లో కైనెటిక్ గ్రీన్ ఈ-లూనా






**ఒంగోలు, కలంకౌంటర్ :** భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో అగ్రగామిగా ఉన్న కైనెటిక్ గ్రీన్, ఈ-లూనా, అధునాతన సాంకేతికత మరియు ఫీచర్లతో కూడిన స్టైలిష్, మల్టీ యుటిలిటీ ఎలక్ట్రిక్ టూ-వీలర్ను ప్రవేశపెట్టింది. భారత ప్రభుత్వం రోడ్డు రవాణా రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ఐపిఎస్, భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ హనీఫ్ ఖురేషీతో కలిసి ఆవిష్కరించారు, ఈ-లూనా అనేది హై-స్పీడ్ ఎలక్ట్రిక్ టూ-వీలర్, ఇది 100% డిజైన్ చేయబడింది, ఇందన పొదుపులు శబ్దం లేని, ఉద్గార రహిత రైడ్ లక్ష్యం. ఈ-లూనా ఆవిష్కరణ సందర్భంగా, నితిన్ గడ్కరీ తన మొదటి వాహనాన్ని గుర్తు చేసుకుంటూ, 'ఈ ప్రత్యేక సందర్భంలో, నేను నా మొదటి వాహనం- లూనా, మా అమ్మ నాకు ఇచ్చిన ప్రతిష్టాత్మకమైన బహుమతిని గుర్తుచేసుకుంటున్నాను. నా మొదటి వాహనంగా లూనా నా హృదయంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది ఈ రోజు నేను అనేక ఇతర వాహనాలను కలిగి ఉన్నాను, మా అమ్మ అందించిన లూనాతో అనుబంధించబడిన జ్ఞాపకాలు నా హృదయంలో చెక్కబడి ఉన్నాయి అన్నారు. అనంతరం కైనెటిక్ గ్రీన్ వ్యవస్థాపకుడు సిఇఓ సులజ్జ ఫిరోడియా మోత్వాని మాట్లాడుతూ, 'ఇ-లూనా యొక్క ఆవిష్కరణ కైనెటిక్ గ్రీన్కి గర్వకారణం, ఇది లూనా వారసత్వంపై వ్యామోహంతో కూడిన పునరాగమనాన్ని సూచిస్తుంది. ఇలూనా ప్రవేశం ఎలక్ట్రిక్ మొబిలిటీ యొక్క రంగం ఒక విప్లవానికి తక్కువ కాదు. కేవలం వాహనం ప్రారంభించడం కంటే, ఇది ఇ-మొబిలిటీ యొక్క భవిష్యత్తు కోసంఅన్నారు.

# వైయస్ జగన్ ను రెండో దఫా ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేద్దాం

- ఉప్పాల రాము, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెడన నియోజవర్గం ఇంచార్జ్, పెడన ఎమ్మెల్యే అభ్యర్థి
- వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులకు విజ్ఞప్తి చేసిన ఉప్పాల రమేష్ (రాము)



**పెడన,కలంకౌంటర్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండోసారి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేద్దామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెడన నియోజకవర్గ ఇంచార్జ్, పెడన ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెడన నియోజకవర్గ కార్యాలయంలో ఉప్పాల రాము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పాల రమేష్ (రాము) మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సామాన్య మధ్యతరగతి వర్గ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రిని చేసేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలోని 216 పోలింగ్ కేంద్రాల్లో బూత్ కమిటీలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, పెడన మున్సిపల్ చైర్మన్ కటకం నాగకుమారి ప్రసాద్, ఎంపీపీలు రాజులపాటి వాణి అచ్యుతరావు, సంగా మధుసూదన్ రావు, వైసిపి పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను,గూడూరు మండల అధ్యక్షులు కొండవీటి నాగబాబు, సుజ్ఞానం మహేష్, వైదాని వెంకట్రావు, పరణం పెదబాబు, వైసిపి కౌన్సిల్ పక్ష నాయకులు బళ్ల గంగయ్య, పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్ మతీన్ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్లు మెట్ల గోపి ప్రసాద్, పిచ్చిక సతీష్ బాబు, సిరివెళ్ల జయేష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లాటి బాలగంగాధర్, తిరుమని శీను, జక్కా ధర్మరాయుడు, దావు బైరవలింగం, దావు శీను, మలిశెట్టి రాజబాబు, గుడిసేవ శ్రీనివాసరావు, కటకం నాగ కుమార్, రక్కీసు వెంకటరామయ్య, గుడిసెవ తేజా ధరణి, ముత్యాల నాగేశ్వరరావు, జల్ల భూపతి, లంకా సుబ్రమణ్యం, గోరిపర్తి రవి, జాన్ రత్నం, జన్యవుల ఝాన్సీ, మొహమ్మద్ సాహెబ్ (మున్నా), వీరంకి నరసింహ, పట్టపు నాని, కోడూరి వాసు, వీణము రాము, తదితరులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్లిన ఎస్సై పైడి బాబుకు ఆత్మీయ సత్కారం...



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందుతూ పనిచేసి బదిలీపై వెళ్లిన బంటుమిల్లి ఎస్ఐ అయినవిల్లి పైడి బాబుకు పుర ప్రముఖులు స్టేషన్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. బంటుమిల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం రాత్రిఆత్మీయ సత్కార వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ ఆత్మీయ సత్కార వీడ్కోలు సభలో పార్టీలకతీతంగా తెలుగుదేశం, వైసిపి జనసేన మరియు గ్రామ ప్రజలతో పాటు మండల పాత్రికేయులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ విధి నిర్వహణలో చట్టానికి లోబడి అందరిని మెప్పించేలా ఎస్సై పైడి బాబు పని చేశారని కొనియాడారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎస్ఐగా అవార్డు తీసుకోవడం ఆయన పనితీరుకు నిదర్శనం అన్నారు. స్టేషన్లో క్రైమ్ రేటు తగ్గించడంతోపాటు, సమస్యలపై సత్వమే కేసులు నమోదు చేయటం, పరిష్కార మార్గాలు చూపి గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పారని పలువురు వక్తులు కొనియాడారు. ఎస్ఐ పైడి బాబు మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు స్టేషన్ సిబ్బందికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. బంటుమిల్లి స్టేషన్ నుండి గన్నవరం నియోజవర్గం ఆత్కూరు స్టేషన్కు బదిలీపై వెళ్లిన మీ అందరి ఆదరాభిమానాలు, ఆశీస్సులు తనకి ఎప్పుడూ ఉండాలన్నారు.. అలాగే బంటుమిల్లి స్టేషన్కు బదిలీపై వచ్చిన ఎస్సై జి వాసుకి పలువురు స్వాగతం పలికారు అనంతరం స్టేషన్ సిబ్బంది మరియు ఆయా పార్టీల నాయకులు ఎస్ఐ పైడి బాబు ని దుస్సాలువాలు,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వైసిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం విక్రయించడానికి రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దు..

- జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి.



**ఏలూరు,కలంకౌంటర్ :** ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్ళు ప్రక్రియ ప్రారంభించి దాదాపుగా 90 రోజులు గడిచిన కారణంగా మరియు రోజువారీ కొనుగోళ్లు బాగా తగ్గినందున కొనుగోల్ ప్రక్రియ ముగించదలచి రైతులు వద్ద మిగిలియున్న ధాన్యమును ఈనెల 15వ తేదీ లోపు సంబంధిత రైతు భరోసా కేంద్రముల వద్ద విక్రయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. ఏదైనా మండలాలలో రైతులు అపరాలు సాగు చేస్తున్న కారణంగా వరి కుప్పలు నూర్పిళ్లు చేయడం ఆలస్యమవు చున్నచో, అట్టి మిగులు ధాన్యమును రబీ సీజన్ లో లేట్ ఖరీఫ్ క్రింద కొనుగోలు చేయుటకు ప్రతిపాదనలు సంబందిత అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. కావున జిల్లా లోని రైతులందరు ఆలస్యముగా నూర్పిళ్లు చేసుకునే ధాన్యమును విక్రయించడానికి ఎటువంటి ఆందోళన చెందవద్దని ఆమె తెలిపారు. జిల్లాలో ఖరీఫ పంట కాలమునకు సంబంధించి, ధాన్యం సేకరణ ప్రక్రియకు జిల్లాలో 261 రైతు భరోసా కేంద్రాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలు గా గుర్తించి 133 కొనుగోలు సహాయక కేంద్రాల ద్వారా గత ఏడాది నవంబరు 10వ తేదీ నుండి ప్రారంభించబడి ఈనెల 7వ తేదీ నాటికి 41,570 మంది రైతుల నుంచి 712.17 కోట్ల రూపాయల విలువైన 3,26,005 మెట్రిక్ టన్నుల ధాన్యమును కనీస మద్దతు ధరకు రైతుల నుండి సేకరించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 657.85కోట్ల రూపాయలు రైతుల యొక్క వ్యక్తిగత ఖాతాకు జమ జేయడం జరిగిందని, మిగిలిన 53.59 కోట్ల రూపాయలు బ్యాంక్ వద్ద జమ చేసే ప్రక్రియలో ఉందని జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు.

# పొగాకు బేరన్ దగ్ధం

- నాలుగు లక్షల రూపాయల ఆస్తి నష్టం



**కొండపి,కలంకౌంటర్ :** మండలం లోని నేతివారి పాలెం ఎస్సీ కాలనీకి అనుకొని ఉన్న సూర్యనారాయణ రైతుకి చెందిన పొగాకు బ్యార్ని పొగాకు కాలుస్తుండగా ప్రమాదవశాత్తు పొగాకు బ్యార్ని తగలబడిపోయింది. సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలు అదుపు చేశారు. నాలుగు లక్షల రూపాయలు పొగాకు తగలబడి పోయిందని రైతు సూర్య నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

# కోడికత్తి శ్రీనుకు ఏపీ హైకోర్టులో ఊరట..

**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డిపై కోడికత్తితో దాడి చేసిన కేసులో నిందితుడిగా ఉన్న జనపల్లి శ్రీనివాస్‌కు హైకోర్టులో ఊరట దక్కింది. నిందితుడు జనపల్లి శ్రీనివాస్ కు బెయిల్ మంజూరు చేసింది ఏపీ హైకోర్టు. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తున్నట్లు హైకోర్టు వివరించింది. కేసు వివరాలు మీడియాతో మాట్లాడొద్దని, ర్యాలీలు, సభల్లో పాల్గొనవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై దళిత, పౌర సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఐదేళ్లుగా జైలులోనే ఉన్నాడు శ్రీనివాస్. విశాఖ సెంట్రల్ జైలులో ఆయన దీక్ష చేసినట్లు ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. తనకు న్యాయం చేయాలని కోరాడు. సీఎం జగన్ వచ్చి సాక్ష్యం చెప్పాలని అన్నాడు. శ్రీనివాస్‌కు మద్దతుగా ఆయన తల్లి సావిత్రమ్మ, సోదరుడు సుబ్బరాజు కూడా ఇటీవల దీక్ష చేశారు.



**చాట్రాయి మండలం కొత్త తాసిల్దార్ మహమ్మద్ మసూద్ అలీ**

-ఎన్ టి ఆర్ జిల్లా,కలంకౌంటర్ :

# చీకటి భూ హక్కు చట్టంపై న్యాయం గెలవాలంటూ, న్యాయదేవత విగ్రహానికి పాలాభిషేకం....




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూహక్కు చట్టంపై న్యాయం గెలవాలంటూ న్యాయదేవత విగ్రహానికి న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు పాలాభిషేకం. వైసిపి ప్రభుత్వం ప్రజలకు హాని చేసే విధంగా నూతనంగా తీసుకువచ్చిన భూ హక్కు చట్టం పోరాటంలో న్యాయం గెలవాలంటూ న్యాయదేవత విగ్రహానికి గురువారం మచిలీపట్నం జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయదేవత విగ్రహానికి పలువురు న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు పాలాభిషేకం చేసి, నూతన భూ హక్కు చట్టం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, తుంగల హరిబాబు, ప్రధాన కార్యదర్శి, కొట్టి రఘురాం లు మీడియాతో మాట్లాడుతూ..... ప్రజలకు అన్యాయం చేసేలా పాలకులు తీసుకువచ్చిన నూతన భూ హక్కు చట్టం రద్దు చేయాలని చేస్తున్న పోరాటంలో ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందనే విశ్వాసం ఉంది అన్నారు. నూతన భూ హక్కు చట్టంపై రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు, రైతులు న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు చేస్తున్న ఉద్యమానికి పూర్తి మద్దతు తెలియజేస్తున్న, పాలకులకు మాత్రం ఎంత మాత్రం మనసు కరగడం లేదు అన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూహక్కు చట్టం రద్దయ్యేంతవరకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, ఆలస్యమైనా న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని నమ్మకం ఉందని న్యాయదేవతను కోరుకుంటూ ఈరోజు న్యాయదేవత విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, బూరగడ్డ అశోక్ కుమార్, డి పోతురాజు, భాగ్యరాజు, ఎండి రిజ్వానుల్లా, మాజీ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎంపీ కొండయ్య, జీవీఎల్ నరసింహారావు, టి సత్యనారాయణ, శంకర్, పుప్పాల ప్రసాద్, మాదివాడ వెంకట నరసింహారావు తదితర న్యాయవాదులతో పాటుగా న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, బాబురావు తదితరులు పాల్గొన్నారు..

# విశాఖ ఉక్కు పరిరక్షణకు ఢిల్లీలో గళమెత్తిన జేడీ

**● ప్రధాని మోడీకి అఖిలపక్ష పోరాట కమిటీ లేఖ ● విశాఖ ఉక్కును ప్రయివేటు పరంచేయద్దని ఢిల్లీలో దీక్ష ● ఆర్.ఐ.ఎన్.ఎల్. ని సెయిల్ తో తిరిగి అనుసంధానించాలి**

**విజయవాడ,కలంకౌంటర్ :** విశాఖ ఉక్కు పరిరక్షణకు ఢిల్లీలో జైభారత్ నేషనల్ పార్టీ గళమెత్తింది. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసింది. ఈ విషయాన్నిజేడీ లక్ష్మీ నారాయణ గురువారం మీడియాకు తెలియజేశారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, స్టీల్ ప్లాంట్ కు సొంత గనులను కేటాయించాలని పోరాట కమిటీ ప్రధాని మోడీని కోరింది. ఆర్.ఐ.ఎన్.ఎల్. ని సెయిల్ తో తిరిగి అనుసంధానించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ కి ఆర్.ఐ.ఎన్.ఎల్. గనులు కేటాయించాలని డిమాండు చేసింది. రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) ని వ్యూహాత్మకంగా అమ్మేయాలని ఎకనమిక్ ఎఫైర్స్ కేబినేట్ కమిటీ 2021, జనవరి 27న తీసుకున్న నిర్ణయాన్నివిశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అని, ఉక్కు ఉద్యమంలో 32 మంది ప్రాణ త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం 66 గ్రామాలకు చెందిన 16,500 మంది రైతులు 20 వేల ఎకరాల పంట పొలాలను అందించారని తెలిపారు. అప్పట్లో కేంద్రం కేవలం 5 వేల కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టిందని, ఇపుడు విశాఖ ప్లాంట్ విలువ 3 లక్షల కోట్లకు పైగా ఉందని వివరించారు. మొదట్లో 3.2 ఎం.పి.టి.ఎ. ఉత్పత్తితో ఆరంభమై, ఇపుడు 7.3 ఎం.పి.టి.ఎ.కి స్థాయి ఎదిగిందని తెలిపారు. స్టీల్ ప్లాంట్ 55 వేల కోట్ల రూపాయలు ఇప్పటికే డివిడెండ్లు, ట్యాక్స్ ల రూపంలో ఆర్.ఐ.ఎస్.ఎల్ కు అందించిందన్నారు. దేశంలోని అన్ని ఉక్కు కర్మాగారాలకు కేపిటేటివ్ మైన్స్ ఉన్నా, సెయిల్ కి మాత్రం ఆ సౌలభ్యం





లేకపోవడంతో విశాఖ ఉక్కు పరిశ్రమ మనుగడకు దెబ్బతగులుతోందన్నారు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకుని విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ నిలిపివేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రధానికి నివేదించింది. ఈ లేఖపై జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వి.వి లక్ష్మీ నారాయణతో పాటు, విశాఖ వైఎస్.ఆర్.సిపి. ఎంపీ ఎం.వి.వి సత్యన్నారాయణ, సిపిఐ కేంద్ర నాయకులు డి.రాజా, సిపిఐఎం కేంద్ర నాయకులు సీతారాం ఏచూరి, ఆంధ్ర మేధావుల సంఘం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, ఐ.ఎన్.టి.యు.సి. జాతీయ కార్యదర్శి రఫీక్, ఆప్ ఆంధ్రప్రదేశ్ ఇన్ చార్జి ఆర్ మణినాయుడు, ఎ.ఐ.సి.సి. ఎస్సీ నాయకుడు రాజేష్ సంతకాలు చేశారు.

# మచిలీపట్నం అసెంబ్లీ నుంచి పోటీకి కొడమంచిలి సిద్ధం...

**● కాంగ్రెస్ పార్టీ టికెట్ కు కెసిఆర్ దరఖాస్తు... ● ముప్పై ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు....**

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** వచ్చే ఎన్నికల్లో మచిలీపట్నం అసెంబ్లీ నుంచి పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్థానిక ప్రముఖ దళిత నాయకులు కొడ మంచలి చంద్రశేఖర్ సిద్ధమయ్యారు. ఈ మేరకు గురువారం విజయవాడలోని ఆంధ్ర రత్న భవనంలో టికెట్ కోసం ఆయన దరఖాస్తు చేశారు. డిసిసి అధ్యక్షులు వింత సంజీవరెడ్డి ఆశీర్వాదంతో ఆయన సమక్షంలో( కేసీఆర్) తన దరఖాస్తును అందజేశారు .1994 నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న కొడమంచిలి చంద్రశేఖర్( కెసిఆర్) పార్టీ పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ వచ్చారు.అనేక ఆటంకాలు , అవాంతరాలు ఎదురైనా పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో కేసీఆర్ తన సేవలు కొనసాగించారు .1999లో మచిలీపట్నం నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా పనిచేసిన కెసిఆర్ 2014 నుంచి మూడు పర్యాయాల పాటు డిసిసి సెక్రెటరీగా పని చేశారు .అనంతరం 2021లో డిసిసి జనరల్ సెక్రెటరీగా పనిచేసిన చంద్రశేఖర్ తదుపరి మచిలీపట్నం టౌన్ ప్రెసిడెంట్ గా పనిచేశారు. ప్రస్తుతం డిసిసి జనరల్ సెక్రెటరీగా పనిచేస్తున్న కెసిఆర్ వచ్చే ఎన్నికల్లో మచిలీపట్నం అసెంబ్లీ నుంచి పోటీ చేసేందుకు సిద్ధమై గురువారం విజయవాడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు .మచిలీపట్నం కు స్థానికుడైన కెసిఆర్ కు అన్ని సామాజిక వర్గాల నేతలు ,పార్టీలు, దళిత సంఘాల తో సత్ సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గెలుపుకి అవకాశం ఉన్న కెసిఆర్ ను పార్టీ పరిగణలోకి తీసుకొని టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటు



పలు దళిత సంఘాలు కోరుతున్నాయి.

# కొండపి నియోజకవర్గ ప్రజల్ని ఓటు అడిగే హక్కు ఒక్క తెదేపా కె ఉంది : దామచర్ల సత్య

**● రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే స్వామిని గెలిపించండి**

**పొన్నలూరు, కలంకౌంటర్ :** కొండపి నియోజకవర్గంలో ప్రజల్ని ఓటు అడిగే హక్కు ఒక్క తెలుగుదేశం పార్టీకె ఉందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. మన గ్రామానికి మన సత్య కార్యక్రమంలో భాగంగా అయన శుక్రవారం పెద్ద వెంకన్న పాలెం, ఇప్పగుంట, చౌటపాలెం, మాలపాడు, తిమ్మపాలెం, భోగనం పాడు, రాజోలుపాడు, కె. అగ్రహారం పంచాయతీల్లో జరిగిన ఆత్మీయ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ ప్రజల్ని ఓటు అడిగే హక్కు తెలుగుదేశం పార్టీని కు ఉందన్న ఆయన నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేసిన ఘనత తెలుగుదేశం పార్టీ సొంతం అన్నారు. నాడు దివంగత మంత్రి పెద్దాయన దామచర్ల ఆంజ నేయులు అభివృద్ధి కి బాటలు వేస్తే ఎమ్మెల్యే స్వామి ఆ పరంపరను ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. గ్రామగ్రామాన సీసీ రోడ్ల నిర్మాణం, ప్రతి గ్రామానికి చెత్త సంపద కేంద్రాలు, మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకు డు గుంతలు. తోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ సొంతం అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యే గా స్వామిని గెలిపించారని అలానే 2024 ఎన్నికల్లో మళ్ళీ గెలిపించి హ్యాట్రిక్ గా ఎమ్మెల్యే గా నిలపాలని కోరారు. ప్రస్తుతం వైసీపీ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని రాక్షస పాలనకు చమరగీతం పాడి చంద్రబాబు నాయుడు ము ఖ్యమంత్రి గా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక మిగిలిన అన్ని సంక్షేమ



పథకాలతోపాటు సంగమేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి నియోజకవర్గ పరిధిలో అందరికీ సాగు – తాగునీరు అందించే బాధ్యత తెలుగుదేశం తీసుకుంటుందని తెలిపారు. మన గ్రామానికి మన సత్యన్న కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరినీ కలిసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్ర గుంట శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్, సీనియర్ నాయకులు కర్ణా కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణ రెడ్డి తోపాటు పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు చీరలు పంపిణీ





**కారంపూడి (పల్నాడు జిల్లా),కలంకౌంటర్ :** కారంపూడి పట్టణం లో శ్రీ వీరాంజనేయ షిరిడి సాయి దేవాలయం వద్ద గురువారం మధ్యాహ్నం సాయి హారతి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ వారం అన్నదాన కార్యక్రమానికి దాత చీతిరాల వెంకట రామాంజనేయులు ధర్మపత్ని కళ్యాణి కుమారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వీరాంజనేయ షిరిడి సాయి మహిళా కమిటీ వారిచే పేదలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ సేవలు




**తిరువూరు (ఎన్ టి ఆర్ జిల్లా), కలంకౌంటర్ :** తిరువూరు బోసు బొమ్మ సెంటర్ లో ఆస్టర్ రమేష్ అమరావతి సూపర్ స్పెషాలిటీ క్లినిక్స్ ప్రారంభిం చారు. ప్రారంభో త్సవ కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర బాబు, డాక్టర్ . తాళ్లూరి రామ కోటేశ్వరావు , డాక్టర్ సురపనేని జయ సింహా దంపతులు, డాక్టర్ శ్రీనివాస్ బహదూర్ దంపతులు ,డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు ఆస్టర్ రమేష్ అమరావతి హాస్పిటల్ తరఫున కోనేరు వెంకటకృష్ణన్, డాక్టర్ మమత డాక్టర్. కళ్యాణ్ (కార్డియాలజిస్ట్) డాక్టర్ ప్రశాంత్ )న్యూరాలజిస్ట్), డాక్టర్ కోనేరు కావ్య ,మరియు మార్కెటింగ్ జనరల్ మేనేజర్ కోనేరు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు ఈ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ లో కార్డియాలజీ ,న్యూరాలజీ. పనమాలజి ,,గ్యాస్ట్రో ఎండోస్కోపిక్ లాంటి సూపర్ స్పెషాలిటీ సేవలు, జనరల్ మెడిసిన్ ,తదితర సేవలు అందుబాటులో ఉంటాయని యాజమాన్యం తెలిపారు

# పొగాకు బోర్డు బయట పొగాకు అమ్మడం కొనడం నేరం! పొగాకు బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్

**కందుకూరు,కలంకౌంటర్ :** పొగాకు బోర్డు ప్రధాన కార్యాలయం గుంటూరు సెక్రెటరీ ఇంఛార్జి శ్రీ దివి వేణుగోపాల్ రీజినల్ మేనేజర్ ఒంగోలు ఎం. లక్ష్మణ రావు వేలం కేంద్రం లో జరుగుతున్న వివిధ పనులను గురువారం పరిశీలించారు. అనంతరం బోర్డు సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ ఆయనసిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని ఎప్పటికీ అప్పుడు నూతన టెక్నాలజీని రైతులకు చేరవేయా లని తెలిపారు. తదనంతరం ఆయన చాలా పొగాకు పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. 1. పక్వానికి వచ్చిన ఆకులను మాత్రమే రెలచాలి. 2. బ్యారన్ లో అల్లిన కర్రలను మోతాదు కి మించి పెట్టకూడదు 3. కురోమెటర్ ని తప్పని సరిగా వాడాలని దీని వలన అగ్ని ప్రమాదాలను నివారిచేందుకు అవకాశం ఉందని



అన్నారు. 4.గొట్టాల పైన విధిగా ఇనుప జాలీలను వాడాలని తెలిపారు. 5. గ్రేడు చేసేటపుడు పోగాకేతర పదార్థాలను వేరు చేయలని తెలిపారు. 6. బేల్లు చేసేటపుడు జాగ్రత్త పడాలి అని తెలిపారు. 7. రైతు సోదరులు వేలం కేంద్రం వెలుపల అమ్మడం కొనడం నేరం అని తెలిపారు. అలా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వివాహ వార్షికోత్సవ సందర్భంగా సన్మానం





**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** స్థానిక వైసీపీ నాయకుడు ఎస్ ఎన్ గుప్త – అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ రేణుకా రాణి దంపతులు వివాహ వార్షికోత్సవ సందర్భంగా వాసవి క్లబ్ ప్రతినిధులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ ఐ పి సి యండూరి సురేష్, తూనుగుంట్ల రంగనాయకులు, వేముల శిరీష, అన్నం అశోక్ కుమార్,ఉడత్తు శ్రీనివాసరావు,జయవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టుశిక్షణను ప్రారంభించిన ఇంటూరి నాగేశ్వరరావు




**కందుకూరు,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో, ఇప్పటికే రెండు బ్యాచ్ లలో 120 మందికి శిక్షణ ఇచ్చారు. 3 వ బ్యాచ్ లో మరో 120 మందికి శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని గురువారం టిడిపి కార్యాలయం ఆవరణలో ఇంటూరి నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇదివరకే రెండు బ్యాచ్ లలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లతోపాటు ఉచితంగా కుట్టు మిషన్లు కూడా అందజేశామని చెప్పారు. గతంలో ఒక్కొక్క బ్యాచ్ లో 60 మందిని ఎంపిక చేయగా వారికి రెండు షిఫ్ట్ లలో శిక్షణ ఇచ్చామన్నారు. 3వ బ్యాచ్ లో శిక్షణ కోసం ఎక్కువమంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 120 మందిని ఎంపిక చేసి మూడు షిఫ్ట్ లలో శిక్షణ ఇవ్వబోతున్నట్లు చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న మంచి ఉద్దేశంతో కుట్టు శిక్షణ కేంద్రాన్ని మొదలుపెట్టామని, మంగళగిరిలో నారా లోకేష్ గారు నిర్వహిస్తున్న స్త్రీ శక్తి కార్యక్రమమే ఇందుకు స్ఫూర్తి అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర ముస్లిం మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు,ఇతర నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యమే

**● ఆడపిల్లల్ని చదువులో, అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి ●పాడిపరిశ్రమలను గ్రామాల్లో మహిళలు జీవనోపాధిగా చేసుకోవాలి ● మహిళలను అన్ని విధాలా ప్రోత్సహించే వ్యక్తి చంద్రబాబు ● మహిళా పాడిరైతులతో ముఖాముఖిలో నారా భువనేశ్వరి**

**అమరావతి,కలంకౌంటర్ :** మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి అన్నారు. మహిళలు తమ శక్తిని ఎప్పుడూ తక్కువ అంచనా వేసుకోవద్దని సూచించారు. తుళ్లూరు మండలం, వెంకటపాలెం గ్రామంలో మహిళా పాడిరైతులతో భువనమ్మ ముఖాముఖి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనమ్మ మాట్లాడుతూ మహిళలను వంటింటి నుండి సమాజంలోకి తీసుకొచ్చి ప్రోత్సహించిన నాయకులు నందమూరి తారకరామారావు గారు. మహిళలకు ఆస్తిలో సమానహక్కు ఇచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ తర్వాత నారా చంద్రబాబునాయుడు కూడా మహిళలను అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అనేక చర్యలు చేపట్టారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు పెట్టి




మహిళలను వ్యాపారాలు, ఆర్థిక రంగంలో ప్రోత్సహించి ముందుకు నడిపారు. 1994లో హెరిటేజ్ సంస్థ బాధ్యతలను చంద్రబాబు నాకు అప్పగించారు. కంపెనీ ఎం.డీ గా నాకు బాధ్యతలు ఇస్తే నా వల్ల ఏం అవుతుంది? అని నేను అన్నప్పుడు నువ్వు చేయగలవు. నువ్వు ముందుకు నడిపించగలవు అని ఆనాడు చంద్రబాబు నాతో అన్న మాటలను నేను ఎప్పుడూ మర్చిపోలేను. కేవలం డిగ్రీ చదివి గృహిణిగా ఉన్న నాపై చంద్రబాబు పెట్టుకున్న నమ్మకం వర్ణించలేనిది. మహిళా శక్తిపై చంద్రబాబుకు అపారమైన నమ్మకం. 1994లో హెరిటేజ్ సంస్థలో కేవలం 400మంది పాడిరైతులు ఉండేవారు. అప్పుడు హెరిటేజ్ కంపెనీ టర్నోవర్ రూ.12కోట్లు మాత్రమే. నేడు 11రాష్ట్రాల్లో హెరిటేజ్ కంపెనీ ఉంది. నేడు కంపెనీ టర్నోవర్ రూ.2,789కోట్లకు పెరిగింది.

# స్పీకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సి ఎం



**అమరావతి,కలంకౌంటర్ :** శాసనసభలో స్పీకర్ తమ్మినేని సీతారామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం వైయస్.జగన్, శాసనమండలి చైర్మన్ కె. మోషేన్ రాజు

# వైసీపీ ఊసే లేని ఆంధ్రప్రదేశే లక్ష్యం

● మరో అరవై రోజుల్లో ఆంధ్రప్రదేశ్ కి మంచిరోజులు ● వైసీపీ పాలన నుంచి విముక్తి కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు ● జనంలోకి జనసేన కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్

**గుంటూరు,కలంకౌంటర్ :** ప్రజలిచ్చిన అధికారాన్ని అడుగడుగునా దుర్వినియోగం చేయటమే కాకుండా తన అసమర్ధ పాలనతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ మండిపడ్డారు. 12 వ డివిజన్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన జనంలోకి జనసేన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. చందన బ్రదర్స్ నుంచి ప్రారంభమై మెదర బజార్ మీదుగా పెద్దపుల సందు పెద్ద మసీదు వరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ వైసీపీ ఊసే లేని ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతీఒక్కరూ కృషి చేయాలన్నారు. వైసీపీ అరాచకాలకు ముగింపు పలికే సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలెవరూ అధైర్యపడవద్దని రానున్న అరవై రోజుల అనంతరం రాష్ట్రానికి మంచిరోజులు రానున్నాయన్నారు. రాష్ట్రం ఒక నియంత చేతిలో చిక్కి అల్లాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం బదులు జగన్ రాజ్యాంగం రాజ్యమేలుతోందని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో వాక్ స్వాతంత్య్రం, భావ ప్రకటనా స్వేచ్ఛని రాష్ట్ర ప్రజలు కోల్పోయారన్నారు. నాలుగేళ్ల పది నెల కాలంగా సాగుతున్న వైసీపీ దాష్టీకాలను ప్రశ్నిస్తే ఎంతటివారినైనా నిర్భంధిస్తున్నారని, అరెస్ట్ లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకి ఏదన్నా కష్టమొచ్చినా, ఎలాంటి ఆపద కలిగినా ప్రజాప్రతినిధులకు చెప్పుకుంటారన్నారు.అలాంటిది కంటికి రెప్పలా కాపాడాల్సిన నేతలే సమస్యగా మారితే ప్రజలు ఇంకెవరికి చెప్పుకోవాలన్నారు. వైసీపీ నేతలు పంచభూతాలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. వైసీపీ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారన్నారు. ఈ పాలన ఎప్పుడు విరగడవుతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలతో మమేకం అవుతూ మేమున్నాం అన్న భరోసాను ప్రజలకు కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలిచ్చిన గొప్ప పాలనా అవకాశాన్ని దుర్వినియోగం చేసుకున్న వైసీపీ నేతలు చరిత్ర హీనులుగా మిగిలిపోనున్నారన్నారు. ప్రజల ఆశీస్సులతో టీడీపీ జనసేన ఆధ్వర్యంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావటం తథ్యమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దాసరి లక్ష్మీ దుర్గ, యర్రంశెట్టి పద్మావతి, పాకనాటి రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లిక, ప్రధాన కార్యదర్శి ఉప్పు రత్తయ్య, అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, నగర కమిటీ సభ్యులు సాగర్, కోటి, రవీంద్ర, నవీన్, బాషా, కిషోర్, కిట్టు, అశోక్, శ్రీను, మల్లీశ్వరి, ఆసియా, గుండాల శ్రీను, మాధవి, ఆశా, రాధిక, అరుణ, అలివేలు, హరి సుందరి, సాంబ్రాజ్యం, కోలా పద్మావతి, నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సబ్ స్టేషన్ ప్రారంభించిన పేర్ని నాని



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** గో సంఘంలో కట్టిన టిడ్కో G+3 ఇళ్లకు సంబంధించి 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని

# వైయస్ షర్మిలకు 2+2 భద్రత పెంపు



**కడప,కలంకౌంటర్ :** పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల అభ్యర్ధన మేరకు రాష్ట్ర డీజీపీ ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం ఉన్న వన్ ప్లస్ వన్ గన్ మెన్ సెక్యూ రిటీ నుండి టూ ప్లస్ టూ గా పెంచడం జరిగిందని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ తెలిపారు. భద్రతా ప్రమాణాల నిబంధనల స్కేల్ మేరకు భద్రతా కల్పించడం జరిగిందని ఎస్.పి వివరించారు. ఎవరైనా వ్యక్తుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, వారికి గన్ మెన్లను కేటాయించమని ఇంటెలిజెన్స్ విభాగం ఇచ్చే సిఫారసు సెక్యూరిటీ రివ్యూ కమిటీ నివేదిక మేరకు గన్ మెన్లను కేటాయించడం జరుగుతుందని జిల్లా ఎస్.పి వివరించారు. కాగా వైయస్ షర్మిల రెండు రోజుల క్రితం తనకు భద్రత కల్పించాలని బహిరంగం గానే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో షర్మిల రాష్ట్రవ్యాప్తంగా పీసీసీ అధ్యక్షురాలు హెూదాలో పర్యటిస్తున్నారు. దీంతో స్థానికంగా ప్రోటోకాల్ అంశాలను పరిగణలోకి తీసుకొని భద్రత ఏర్పాటు చేయడంతో పాటు వన్ ప్లస్ వన్ గన్ మెన్ సెక్యూరిటీ నుండి టూ ప్లస్ టూ గా పెంచడం జరిగిందని కడప జిల్లా ఎస్పీ తెలిపారు.

# హస్తిన బాట పట్టిన జగన్

● పొత్తుల హడావుడితో కంగారుగా ఢిల్లీకి సీఎం
● ప్రధాని నరేంద్ర మోడీ తో భేటీ కానున్న ముఖ్యమంత్రి
● ఇండియా టుడే సర్వేతో అధికార పార్టీ లో గుబులు

**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటన తో అధికార పార్టీ లో అలజడి మొదలైంది. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన ముగియగానే జగన్ మోహన్ రెడ్డి హస్తిన బాట పట్టడం చర్చనీయాంశంగా మారింది. బీజేపీ ప్రతిపక్ష టీడీపీ తో జత కట్టనున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన చర్చనీయాంశంగా మారింది. మరోవైపు లోక్ సభ ఎన్నికల్లో టీడీపీ హవా వున్నట్లు గురువారం ఇండియా టుడే సర్వే లో తేలడంతో వైసీపీలో గుబులు పుట్టిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. గురువారం సాయంత్రం 5 గంటలకు విజయవాడలోని గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు సీఎం జగన్. ఈ రాత్రి 1, జన్‌పథ్ నివాసంలో ముఖ్యమంత్రి జగన్ బస చేస్తారు. అపాయింట్‌మెంట్ షెడ్యూల్ ప్రకారం శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో సీఎం జగన్ మోహన్ రెడ్డి సమావేశం కానున్నారు. ప్రధాని నరేంద్ర మోడీతో భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రి జగన్ చర్చించే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల, పోలవరం నిధులు త్వరితగతిన విడుదలకు ఆదేశాలు, పోలవరం ప్రాజెక్టు పూర్తి నిర్మాణ వ్యయంకు సంబంధించిన ఆమోదం, కేంద్ర జలశక్తి శాఖ పరిశీలనలో ఉన్న అంశాలతో పాటు పెండింగ్ అంశాల పరిశీలన, 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకూ తెలంగాణ రాష్ట్రానికి సరఫరాచేసిన విద్యుత్‌కు సంబంధించి బకాయిల క్లియరెన్స్ కేంద్ర వాటా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన పన్ను చెల్లింపులు, జాతీయ ఆహార భద్రతాచట్టం కింద ఆంధ్రప్రదేశ్‌కు మరింత ఎక్కువ కవరేజీ, ఏపీకన్నా ఆర్థికంగా ముందువరుసలో ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు సమానంగా వాటా ఈ వాటా లభిస్తే రాష్ట్రంలో 56 లక్షల కుటుంబాలకు కేంద్రం రేషన్ దక్కే అవకాశం విభజన సమయంలో ఏపీకి ఇచ్చిన హామీలు, కొత్త జిల్లాల్లో ఏర్పాటవుతున్న మెడికల్ కాలేజీలకు కేంద్రం వాటాగా మరింత సాయం, ఏపీఎండీసీ కింద ఏర్పాటయ్యే ప్లాంట్లకు ముడి ఖనిజం ఇచ్చేలా కేంద్ర గనుల శాఖకు ఆదేశాలు, ఏపీ పౌరసరఫరాల శాఖకు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న సబ్సిడీ బకాయిల క్లియరెన్స్ వంటి అంశాలపై చర్చించే అవకాశం ఉంది.

**టీడీపీ బలహీనంగా ఉన్నందునే పొత్తుల కోసం వెంపర్లాడుతున్నారు : ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి**

టీడీపీ అధినేత చంద్రబాబు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కలవడం తెలిసిందే. దీనిపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. గతంలో బీజేపీ నేతలను తిట్టిన చంద్రబాబు పొత్తుల కోసం ఎక్కడికైనా వెళతాడని విమర్శించారు. ఏపీలో టీడీపీ బల హీనంగా ఉండడం వల్లే బీజేపీతో ఏదో ఒక రకంగా పొత్తు పెట్టుకోవాలని చూస్తున్నాడని వ్యాఖ్యానించారు. చంద్రబాబు, టీడీపీ బలహీనత ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఈ పర్యటన ఒక నిదర్శనం అని పేర్కొన్నారు. టీడీపీ గతంలోనూ ఇలాగే పొత్తుల కోసం ప్రయత్నాలు చేసిందని, బలం ఉంటే ఒకరితో పొత్తుల కోసం వెంపర్లాడాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన వెంటిలేటర్ పై ఉన్న పార్టీని బలంగా చూపించడం కోసం తీవ్రనిరాశా నిస్పృహలతో చేస్తున్న ప్రయత్నంలా కనిపిస్తోందని సజ్జల పేర్కొన్నారు.

# గ్రూప్ 2 పోటీ పరీక్షలకు ఉద్యోగార్థులకు తగినంత సమయం ఇవ్వాలి

● ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తెలుగు దేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ లు డా కంచర్ల శ్రీకాంత్ , వేపాడ చిరంజీవి,భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి.



**అమరావతి, కలంకౌంటర్ :** తెలుగు దేశం పార్టీ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి సభ్యులు డా కంచర్ల శ్రీకాంత్ , వేపాడ చిరంజీవి,భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి లు ఏపీపీఎస్సీ కార్యాలయం నందు ఏపీపీఎస్సీ ఛైర్మన్ కు పోటీ పరీక్షల సన్నద్ధకి తగిన సమయం ఇవ్వాలని వినతి పత్రం అందించారు. ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 2 ఉద్యోగ నోటిఫికేషన్ నందు ప్రిపరేషన్ కి తగిన సమయం ఇవ్వకపోవడం తో ఉద్యోగార్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. గత 5 సంవత్సరాలుగా నోటిఫికేషన్ లు లేకపోవడం తో నిరుద్యోగ యువత, జీవనోపాధి కోసం వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి పొందవలసి వచ్చింది. చిరుద్యోగులు అయిన టీచర్లు సచివాలయ ఉద్యోగులు కూడా తీవ్ర పని ఒత్తిడి కారణంగా ప్రిపేర్ అవ్వలేకున్నరని, అంతేకాక గత నోటిఫికేషన్ ల నందు పరీక్ష కి నోటిఫికేషన్ కి మధ్య కనీసం 4 నెలల సమయం ఉండేదని కానీ ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ లో ప్రేపరషన్ కి కొద్ది సమయం మాత్రమే ఇవ్వడంతో 5 లక్షల మంది నిరుద్యోగులు చాలా నష్టపోతున్నారు ,కావున కమిషన్ వెంటనే స్పందించి ప్రిలిమినరీ పరీక్ష నీ 40 రోజులు వాయిదా వేసి ప్రిపరేషన్‌కు తగినంత సమయం ఇవ్వవలసినదిగా ఎమ్మెల్సీ లు కోరారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకులు



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లిమండలం నాగన్న చెరువులోని నాగన్న చెరువు గ్రామ వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నాగేశ్వరావుపేటలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆ పార్టీ పెడన నియోజవర్గ ఇన్చార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ స్వగృహం నందు గురువారం టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు 45 మంది నాగన్న చెరువు గ్రామ వైసీపీ కార్యకర్తల కుటుంబాలు మరియు గ్రామ సర్పంచ్ భర్త తమ్మినీడి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ జండా కప్పుకుని పార్టీలో జాయణయ్యారు. . ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం తోనే రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కాగిత కృష్ణ సార్ నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కందుకూరు నియోజకవర్గ బిజెపి సమన్వయకర్తగా ఘట్టమనేని హరిబాబు

**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరులోని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నియోజకవర్గ సమన్వయకర్తగా సీనియర్ నాయకులు ఘట్టమనేని హరిబాబు నియమించబడిన సందర్భంగా నియోజకవర్గంలోని మండల బాధ్యులు వివిధ మోర్చాల నాయకులు సీనియర్ నాయకులు భారతీయ జనతా పార్టీ అభిమానుల ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా హాజరైన బాధ్యులు నాయకులు హరిబాబు కి సంపూర్ణ సహకారాలు అందిస్తూ పార్టీ పురోగతికి తమ వంతు సహకారం అందిస్తామని, మీ పదవీకాలంలో పార్టీ పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు ఓ కన్వీనర్ జొన్నాదుల సురేష్ రూరల్ మండల అధ్యక్షుడు చల్ల వెంకట్రాజ గుడ్లూరు మండల అధ్యక్షులు యండమూరి సుధాకర్ మలేటివారిపాలెం అధ్యక్షులు డేవిడ్ కరుణ జిల్లా ఎస్. టి. మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాథ వైకుంఠం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి సుండి మురళీధర్ ఉపాధ్యక్షులు బొర్రా కోటేశ్వరరావు, మాల్యాద్రి నాయుడు కోశాధికారి చిన్ని పాండురంగయ్య సీనియర్ నాయకులు భూషయ్య జొన్నాదుల మోహన్రావు బెజవాడ వెంకయ్య సుబ్రహ్మణ్యం నాయకులు ఉన్నం భాస్కర్ రావు కార్యదర్శి బెల్లంపల్లి శ్రీధర్ సోషల్ మీడియా శివ మహేశ్వరరావు ఓబీసీ మోర్ చా పట్టణ శాఖ అధ్యక్షులు మాటూరి రమేష్ నాయుడు గొడ్డటి రాఘవ కిసాన్ మోర్చా నాయకులు పాలూరి మాలకొండ రెడ్డి ఆలూరు రాజేశ్వరరావు పాకల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు









టిడిపి ఎం ఎల్ ఏ ల నిరసన దృశ్యాలు

-విజయవాడ, కలంకౌంటర్ :

# టి వి ఫోటోగ్రాఫర్ కు సన్మానం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ లో అవార్డు పొందిన ప్రముఖ టి వి ఫోటోగ్రాఫర్ పోతన ఓం ప్రకాష్ కు గురువారం సాయంత్రం మచిలీపట్నం డివిజన్ ఫోటోగ్రాఫర్స్ మరి వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం నగర్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మచిలీపట్నం వాసిగా జాతియస్థాయిలో అవార్డు పొందటం మచిలీపట్నానికే గర్వకారణం అని అన్నారు.ఓం ప్రకాష్ మాట్లాడుతూ 18,000 సీరియల్స్ చేసినందుకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో పేరు నమోదు కావటం ఆనందంగా ఉందని మరో రెండు వేల సీరియల్స్ చేసినట్లయితే గిన్నిస్ బుక్ లో పేరు నమోదు అవుతుందని తెలియజేశారు. అవార్డు పొందిన జాతీయ స్థాయిలో గుర్తింపు కన్నా మచిలీపట్నం వాసిగా తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈనాడు ఈటీవీ అధినేత కు,ఇతర సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.అసోసియేషన్ సంఘ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ చిన్న వయసులోనే పోతన ఓం ప్రకాష్ జాతియ స్థాయిలో అవార్డు పొందటం యువతకి ఒక ఆదర్శప్రాయం అని అన్నారు.కష్టపడి విజేతగా నిలిచి ఎన్నో వందల మంది ఫోటోగ్రాఫర్లను వీడియో గ్రాఫర్లను తయారు చేసిన ఓంప్రకాష్ సేవలు ఆదర్శప్రాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం డివిజన్ ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలంకుర్తి శేష కార్యదర్శి అనంత్ గౌరవ అధ్యక్షులు కోక సత్యనారాయణ,ఓం ప్రకాష్ బాల్యస్నేహితులు మాదిరెడ్డి అంజిబాబు మరకాని వాసు పంచకర్ల వాసు మచిలీపట్నం పెడన డివిజన్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com